


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 15 జూలై 2024




## ఎన్డీఏ కూటమి విజయోత్సవ ఆత్మీయ సమావేశం




శతఘ్ని న్యూస్: నరసాపురం, ఆంధ్ర రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి ప్రజలు ఇచ్చిన తీర్పు అనుసరించి ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ మంచి పరిపాలన అందించేందుకు ఎన్డీఏ కూటమి కృషి చేస్తుందని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. ఆదివారం మొగల్తూరు మండలం జగన్నాథపురం గ్రామంలో ఎన్డీఏ కూటమి విజయోత్సవ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జనసేన పార్టీకి నూటికి నూరు శాతం ఎమ్మెల్యేలు ఎంపీలు విజయం సాధించి ప్రపంచమంతా జనసేన పార్టీ విజయాన్ని చారిత్రాత్మక విజయంగా అభివర్ణించడం దానికి జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ కృషి వల్లనే అని తెలిపారు. గడిచిన వైకాపా ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు సక్రమంగా నిర్వహించకుండా అవినీతి పరిపాలన అందించడం వల్లే రాష్ట్ర ప్రజలు బ్రహ్మాండమైన తీర్పు ఎన్డీఏకు అందజేశారని ఆయన గుర్తు చేశారు. నరసాపురం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా పరిపాలన నిజాయితీగా అందించేందుకు తమ శక్తులు లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నరసాపురం నియోజకవర్గం ఏర్పడిన అనంతరం ఎన్నడూ లేని విధంగా బంపర్ మెజార్టీతో జనసేన–టిడిపి–బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు కలిసి గెలిపించడం జరిగిందని వారి అందరి కోసం న్యాయపరమైన నిజాయితీపరమైన పరిపాలన అందించేందుకు పనిచేస్తానని తెలిపారు. గ్రామాలలో త్రాగునీరు మురుకు డ్రైన్లు, సిమెంట్ రోడ్లు, కాళీపట్నం జమిందార్ భూముల పట్టాల సమస్య వంటి అభివృద్ధి పనులు తగిన ప్రాధాన్యతను బట్టి అందరు సహకారంతో చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్త సహకారంతో నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని వెల్లడించారు. భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నుండి వయా జగన్నాథపురం మోలపర్రు బీచ్ వరకు నాలుగు వరసల రహదారి అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. భీమవరం నరసాపురం పెడన తీర ప్రాంతాల అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా తమ శక్తివంతంగా లేకుండా కృషి చేసి ఈ ప్రాంత ప్రజల అభిమానానికి శాశ్వతంగా ఉండేందుకు కృషి చేస్తానని తెలిపారు. పెడన శాసనసభ్యులు కాగితపు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు రాష్ట్రం అధోగతి పాలు అవ్వడం వల్లే ప్రస్తుతం ఎన్.డి.ఏ కూటమికి ఓటర్లు బంపర్ మెజార్టీతో గెలుపొందించారని అన్నారు. తన తండ్రి కాగితపు వెంకట్రావును దృష్టిలో పెట్టుకుని నన్ను కూడా ఆత్మీయ సమావేశానికి ఆహ్వానించిన ఆహ్వానం కమిటీ సభ్యులకు, సహచర శాసనసభ్యులకు, ఎన్డీఏ కూటమి అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హతన ప్రతివారికి అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తొలుతగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి ఆంజనేయులు, పెడన శాసనసభ్యులు కాగితపు కృష్ణ ప్రసాదు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పొత్తూరి రామరాజు, జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు, జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి చిన్నలకు ఆహ్వాన కమిటీ సభ్యులు శాలువలతో సత్కరించి ఘనంగా అభినందించారు. అనంతరం గ్రామంలో నేతలు ఏర్పాటుచేసిన టిడిపి–జనసేన పార్టీలకు చెందిన జెండాలను అభిమానులు సమక్షంలో ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బలిజలు అన్నిరంగాలలో ఎదగాలి: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



శతఘ్ని న్యూస్: తిరుపతి, ఆదివారం సాయంత్రం నంద్యాల బలిజ సంఘీయుల ఆధ్వర్యంలో నూతనంగా అసెంబ్లీకి ఎన్నికైన బలిజ ప్రజాప్రతినిధులను సన్మానించారు. స్థానిక ఆర్కే ఫంక్షన్ హాల్లో జరిగిన బలిజ సామాజిక వర్గ ప్రజాప్రతినిధుల ఆత్మీయ అభినందనలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ చెన్నంశెట్టి రామచంద్రయ్య తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. రాయలసీమ జిల్లాల్లో బలిజలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలంటే రాజకీయ ప్రాధాన్యతను పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. రాజకీయాల్లో రాణించాలంటే బలిజలు ధైర్యంగా ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును నంద్యాలలో అక్రమంగా అరెస్ట్ చేసి రాజమండ్రిలో జైలు పెట్టినప్పుడు బేషరతుగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తామని ప్రకటించి చంద్రబాబుకి మద్దతుగా నిలిచారని ఆయన చెప్పారు. దీనితో రాష్ట్ర రాజకీయాలు ఒక మలుపు తిరిగాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 27శాతం ఓటర్లుగా ఉన్న కాపు, బలిజ సామాజికవర్గం ఈసారి పూర్తిస్థాయిలో కూటమికి మద్దతు పలకడంతో కూటమి ఘన విజయంలో కీలకపాత్ర వహించారని చెప్పడంలో అతిశయోక్తి కాదని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో హామీని అమలు చేసి ముందుకి పోతోందని శ్రీనివాసులు స్పష్టం చేశారు.



## నంద్యాలలో మంత్రి కందుల దుర్గేష్ పర్యటన





శతఘ్ని న్యూస్: నంద్యాలలో మంత్రి కందుల దుర్గేష్ పర్యటించారు. స్థానిక పట్టణంలోని చిన్న చెరువు టూరిజం ప్రాంతాన్ని మంత్రులు దుర్గేష్, ఫరూక్ పరిశీలించారు. మంత్రి కందుల దుర్గేష్ కు టిడిపి జనసేన సమన్వయ కర్త పిడతల సుధాకర్ ఆధ్వర్యంలో జనసైనికులు ఘనస్వాగతం పలికారు. జనసేన కార్యాలయంలో స ం బ రా లు అ ం బ రా ం టా యి . మొదటిసారి నంద్యాలకు వచ్చిన మంత్రికి శాలువా కప్పి జనసైనికులు సన్మానించారు. స్థానిక కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నంద్యాల కూటమి అభ్యర్థి ఫరూక్ విజయంలో జనసైనికుల కృషి మరువలేనిదన్నారు. భవిష్యత్తులో జనసైనికులకు మంచి గుర్తింపు ఉంటుందని, జిల్లాను ఏపీ టూరిజంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. నంద్యాల చుట్టూ ఉన్న నవనందుల్ని అభివృద్ధి చేస్తామని, టూరిజంలో పెట్టుబడులు పెట్టే వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఏపీని టూరిజం హబ్ గా మారుస్తామన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 15 జూలై 2024







## గంగానమ్మ ఆలయం పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న లోకేష్ మరియు చిల్లపల్లి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిలోని గంగానమ్మతల్లి ఆలయ పునఃనిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు మరియు జనసేనపార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడాలని కోరుతూ ప్రతిఏటా ఆషాడమాసంలో గంగానమ్మ తల్లి ఉత్సవాలు నిర్వహించడం హర్షణీయమని అన్నారు. తాడేపల్లికి చెందిన సీనియర్ నేత దొంతి రెడ్డి సాంబిరెడ్డి నేతృత్వంలో ఇటీవల ఆలయాన్ని పునఃనిర్మాణాన్ని చేపట్టారు. ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిన సీనియర్ నేత దొంతి రెడ్డి సాంబిరెడ్డి, కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన–టిడిపి–బీజేపి నియోజకవర్గ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## 1 2 వ డివిజన్ నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు

శతఘ్ని న్యూస్: ఏలూరు, జనసేన పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కూనిశెట్టి మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో 12 వ డివిజన్ నాయకులు, కార్యకర్తలతో రెడ్డి అప్పలనాయుడు సమక్షంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన నాయకులకు రెడ్డి అప్పల నాయుడు దిశా నిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. 12 వ డివిజన్లో ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, వాటికి పరిష్కార మార్గం చూపుతానని, త్వరలోనే ఈ డివిజన్లో జనసేన పార్టీ నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని, అలాగే 12 వ డివిజన్ లో ఉన్న వార్డులోకి వచ్చి నేరుగా స్థానిక సమస్యల మీద అవగాహన చేసుకొని పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## విజయోత్సవ సంబరాలు



శతఘ్ని న్యూస్: సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం కంచరపాలెం గ్రామంలో జనసేన నాయకులు రమేష్, లోకనాదం ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనసేన పార్టీ వరదయ్యపాలెం మండల అధ్యక్షులు చిరంజీవి యాదవ్ మరియు తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దసరధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో కష్టపడ్డా జనసేన కార్యకర్తలందరికి తగిన గుర్తింపు ఉంటుందని తెలియచేసారు. దసరధన్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఈ గ్రామానికి కనీస వసతులు కూడా కల్పించలేదు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావడం సంతోషంగా వుంది గ్రామానికి కావలసిన వసతులన్నీ కూటమి ప్రభుత్వం కల్పిస్తుంది ఈ కూటమి ప్రభుత్వం విజయానికి తోడ్పాడ్డ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు తులసి రామ్,ప్రధాన కార్యదర్శి కేశవ, సంయుక్త కార్యదర్సులు పృద్వి, ప్రసాద్, అరవింద్, ప్రవీణ్, చందు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకి స్వాగతం పలికిన ఆకుల ఉమేష్



శతఘ్ని న్యూస్: హిందూపురం, కోడికొండ చెక్ పోస్ట్ దగ్గర ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకి జనసేన పార్టీ హిందూపురం నియోజకవర్గ సమన్వయబాధ్యులు జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ జనసేన పార్టీ తరుపున ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన–టిడిపి–బిజేపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీమతి లోకం మాధవి ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలు తొలగింపు



శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల, వైసిపి హయాంలో నెల్లిమర్ల నియోజకవర్గం మోపాడ పంచాయతీలో గల ప్రభుత్వ వైద్యశాల దగ్గర అక్రమంగా నిర్మించిన పశువుల షెడ్ నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి లోకం మాధవి ఆదేశాల మేరకు కలెక్టర్ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలు తొలగించటం జరిగింది.

## జనసేన క్రియాశీలక సభ్యత్వ అవగాహన కార్యక్రమం



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం, జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి అవగాహన సమావేశంను నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు అవగాహనను కల్పించడం జరిగింది. మరియు క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్లను ఎంపిక చేయడం జరిగింది. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఈనెల జూలై 18 నుండి 28 వరకు జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదును యుద్ధ ప్రతిపాదికన యజ్ఞంలాగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, జనసేన మీడియా ఇంచార్జ్, నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నీట మునిగిన పంటను పరిశీలించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



శతఘ్ని న్యూస్: గోపాలపురం నియోజకవర్గం, ఆదివారం ఈస్ట్ చోడవరం మరియు వెస్ట్ చోడవరం, తెలికిచెర్ల గ్రామాలలో భారీ వర్షాల కారణంగా నీట మునిగిన పంటను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు రైతులు మరియు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు మరియు ఎన్.డి.ఏ కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 15 జూలై 2024







## అత్యాచార ఘటనపై జనసేన నేత గురాన అయ్యలు దిగ్భ్రాంతి



శతఘ్ని న్యూస్: విజయనగరం, అభం శుభం తెలియని ఆరునెలల చిన్నారిపై అత్యాచార యత్నం చేసిన సంఘటనపై జనసేన నేత గురాన అయ్యలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ అమానుషమైన సంఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. బాధిత బాలికకు మరింత మెరుగైన వైద్యం అందించాలని, ఈ ఘటనకు పాల్పడిన నిండితుడిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఇలాంటి పరిస్థితుల్లో పోలీస్ యంత్రాంగం, ప్రభుత్వం అన్యాయానికి గురైన ఆ బిడ్డకు, వారి కుటుంబానికి అండగా నిలబడాలని కోరుకుంటున్నానని చెప్పారు.

## పచ్చదనం - పరిశుభ్రత



శతఘ్ని న్యూస్: చీపురుపల్లి, మెరకముడిదాం మండలం భైరీపురం గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద వైస్సార్సీపీ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా కాలువలలో చెత్త పేరుకుపోయి ఉనా శుభ్రం చెయించలేదు. కావున కూటమి ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శికి చెప్పి ఆదివారం టీడీపీ గ్రామ ఎక్స్ సర్పంచ్ & మండల ప్రధాన కార్యదర్శి కెంగువ దనుంజయ జనసేన ఐటీ కో-ఆర్డినేటర్ అగురు వినోద్ కుమార్ దగ్గర ఉండి కాలువలను పరిశుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రెడ్డి రామకృష్ణ తదితరులు పొల్గొనడం జరిగింది.

## యువత, పెద్దలు, గ్రామస్థులు బాధ్యత తీసుకోవాలి



శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం, ఐ.పంగిడి మెయిన్ రోడ్డు కొవ్వూరు వైపు స్మశాన వాటిక వద్ద చెత్తను తొలగించమని పంచాయతీ సెక్రటరీని లోఅర్గా వారు వెంటనే స్పందించి చెత్తను తొలగించి ఫెన్సింగ్ వెయ్యటం జరిగింది. అయినా సరే ఎక్కడి నుండో వ్యాన్లతో రోడ్డు ప్రక్కన చెత్తను డంప్ చేయటం జరుగుతుంది. ఆదివారం రోడ్డు ప్రక్కన డంప్ చేయడానికి వచ్చిన వ్యాన్ ను జనసైనికులు పెరుగు శివ, యశ్వంత్, బొల్లా గోవిందు మొదలైన వారు నిలుపుదల చేసి వెనక్కి పంపడం జరిగింది. ఐ.పంగిడి గ్రామంలో ఇతర గ్రామాల నుంచి తెచ్చి ఇక్కడ రోడ్లు ప్రక్కన చెత్త వేస్తున్న వారిని గమనించి గ్రామాన్ని రోగాలు, జబ్బులు నుంచి ప్రజలను కాపాడాలని కోరుతున్నామని. వర్షాకాలం వచ్చింది పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుతామో అలాగే మన గ్రామాన్ని కూడా శుభ్రంగా ఉంచే విధంగా యువత, పెద్దలు, గ్రామస్థులు బాధ్యత తీసుకోవాలని కోరడం జరిగింది.

## జనసేన పార్టీ కుటుంబ సభ్యులు అందరూ క్రియాశీలక సభ్యులుగా చేరండి రాయపూడి వేణుగోపాలరావు



శతఘ్ని న్యూస్: కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం, జనసేన పార్టీ కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుంచి 28 వరకు జరగనున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి. జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించిన రూ.5 లక్షల జీవిత భీమా, రూ.50 వేల ప్రమాద భీమాతో కూడిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలని కోరుచున్నాము. సభ్యత్వ నమోదుకు ఆధార్ కార్డు, ఫొటో, మొబైల్ నెంబర్, నామిని పేరు, నామిని ఆధార్ కార్డుతో పాటు రూ.500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రజలు జనసేన పార్టీలో సభ్యులుగా చేరేందుకు ముందుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## జనసైనికుడు వంశీ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: సత్యవేడు నియోజకవర్గం, సత్యవేడు మండలం, కొలదం గ్రామంలో కొద్దిరోజుల క్రితం చనిపోయిన జనసైనికుడు వంశీ కుటుంబాన్ని పరామర్శించి, మండల అధ్యక్షులు కూరాకుల రూపేష్ మరియు నాయకుల సమక్షంలో నియోజకవర్గం ఇంచార్జ్ కొప్పుల లావణ్య కుమార్ మరియు జిల్లా కార్యదర్శి హేమ కుమార్, నాగలాపురం మండల అధ్యక్షులు మణికంఠ చేతులమీదుగా రూపాయలు 20,500/- ఆర్థిక సాయం చేయడం జరిగింది. లావణ్య కుమార్, రూపేష్ మాట్లాడుతూ వంశీ సోదరుడు సదమయ్యకి మంచి ఉద్యోగం ఇప్పించి కుటుంబానికి ఎప్పుడు ఎలాంటి అవసరం ఉన్నా అండగా ఉంటామని వంశీ తల్లి నిర్మల, చిన్న రాసు నాన్నలతో మాట్లాడుతూ వాళ్లకు ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. వంశీ మరణాన్ని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని వంశీ మరణం మమ్మల్ని కలిచి వేసింది, ఆయన పార్టీ కోసం చేసిన కృషిని గుర్తు పెట్టుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆదేవుని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు హేమంత్, ప్రధాన కార్యదర్శి చెంచయ్య పాల్గొన్నారు.

## నూతన కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిసిన కూటమి నాయకులు



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, రాయచోటి, నూతనంగా భాద్యతలు చేపట్టిన కలెక్టర్ చమకూరి శ్రీధర్ ని కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఎన్డీయే కూటమి నేతలు వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు వరుసల రోడ్డు పనులు అర్ధాంతరంగా మధ్యలో ఆగిపోయిన రాయచోటి నుండి సుండుపల్లి మీదుగా రాయవరం, పింఛ వరకు ప్రభుత్వం నుంచి తగిన నిధులు మంజూరు చేసి ఆ రహదారి పనులను పూర్తిచేసి నిరంతరం రద్దీగా ఉండే రోడ్డుపై ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా తక్షణమే తగు చర్యలు తీసుకుని వాహన దారులకు రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా ఎన్డీయే ప్రభుత్వం ద్వారా జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో బలహీన వర్గాల ప్రజలందరి అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. అనంతరం తంబల్లపల్లి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పోతుల సాయినాథ్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో శాంతి భద్రతల కోసం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లక్ష్మీనారాయణ, గోపాలకృష్ణ, పవన్ రెడ్డి, బీజేపీ నేత రమణగౌడ, రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం మహిళా కార్యదర్శి మల్లూరు సునీత, జనసేన-తెలుగుదేశం బీసీ నేత గంతల చెన్నకృష్ణ, జనసేన యువనేత సలీమ్, జనసైనికులు, ఎన్డీయే కూటమి శ్రేణులు జనసైనికులు పాల్గొన్నారు.

## తిరుపతి వెంకన్నకు మొక్కు చెల్లించుకున్న పొదలాడ జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: రాజోలు, పొదలాడకు చెందిన జనసేన నాయకులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యేగా గెలుపొందాలని అలాగే రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మరియు జనసేన-టిడిపి-బిజెపి కూటమి అధికారంలోకి రావాలని తిరుపతి వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్నారు. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ గెలిచి మరియు జనసేన-టిడిపి-బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా పొదలాడ జనసేన గ్రామశాఖ అధ్యక్షులు పంచదార చినబాబు, మేడిచర్ల రామకృష్ణ, పిండి నారాయణరావు, కల్వకొలను లక్ష్మి రామకృష్ణ, కాళీ ఏడుకొండలు తదితరులు మొక్కు చెల్లించుకున్నారు.

## జనసైనికుని పరామర్శించిన ఎమ్మెల్యే నడుకుదిటి ఏశ్వరరావు




శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండలం, లావేరు పంచాయతీ లావేరు గ్రామ జనసేన పార్టీకి చెందిన రౌతు జగదీష్ ఇటీవల ప్రమాదానికి గురవడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆదివారం ఎమ్మెల్యే నడుకుదిటి ఏశ్వరరావు ఆ జనసైనికుని కలిసి పరామర్శించి, మెరుగైన చికిత్స అవసరమైన సహాయాన్ని అందిస్తానని, ధైర్యంగా ఉండమని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తరుపున దోర రాజారమేష్, రాజేష్, కూటమి సభ్యులు ముప్పిడి సురేష్, లుకలాపు అప్పలనాయుడు, ఐనపకుర్తి తోటయ్యదొర, లంకలపల్లి శ్రీను, లంకలపల్లి ఆనంద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

సోమవారం, 15 జూలై 2024


## 97వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



శతఘ్ని న్యూస్: పెందుర్తి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం జీవీఎంసీ 97వ వార్డు జీవీఎంసీ జోనల్ అధికారులు మరియు స్థానిక కార్పొరేటర్ శ్రీమతి వసంతా శంకరరావుతో కలిసి వార్డు పర్యటనలో పాల్గొని ముందుగా సుజాతనగర్ వెంకటాద్రి నగర్, టీచర్స్ లేఔట్ సంపత్ వినాయక నగర్, వీర నగర్ మరియు భాస్కర్ రెడ్డి లేఔట్, చిన్నమూసిడివాడ మెయిన్ రోడ్ లో పర్యటించి స్థానిక సమస్యలపై ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వెంటనే అధికారులకు సూచించిన తొలిత గతిన పూర్తి చేయాలని సూచించిన ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జీవీఎంసీ జోనల్ కమిషనర్ హైమావతి 97వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి శ్రీ వసంత శంకర్రావు 97వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు సేనాపతి సోమశేఖర్ మరియు పెందుర్తి మండలం జీవీఎంసీ 97వ వార్డ్ ఉమ్మడి ఎన్.డి.ఎ కూటమి నాయకులు కాలనీ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని వారి యొక్క సమస్యలను వివరించడం జరిగినది.

## శ్రీశ్రీశ్రీ భూలోకమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

శతఘ్ని న్యూస్: పెందుర్తి మండలం గవరపాలెం పంచాయతీలో శ్రీశ్రీశ్రీ భూలోకమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంలో ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమంలో అనకాపల్లి మాజీ శాసనససభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, పెందుర్తి మండలం మాజీ జెడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ మరిడితల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



శతఘ్ని న్యూస్: పెందుర్తి, జీవీఎంసీ 95 వ వరలక్ష్మి నగర్లో శ్రీశ్రీశ్రీ మరిడితల్లి అమ్మవారి పండుగ మహోత్సవంలో ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వార్డు అధ్యక్షులు కంచిపటి మధు, తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు దాట్ల మధు మరియు జీవీఎంసీ 95వ వార్డు ఉమ్మడి ఎన్.డి.ఏ కూటమి నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## జన చైతన్యమే జనసేన ఆశయం: పెంటేల బాలాజి




శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, జనచైతన్యమే జనసేన ఆశయమని, జనసేన పార్టీ సభ్వత్వ నమోదు కార్యక్రమం మహాయజ్ఞంలా కొనసాగనుందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో–కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ జనిసిన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించాలని పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ అదేశించారని వెల్లడించారు. జనేసేన పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పార్టీ నాయకులు, శ్రేణులకు ఇందుకు సంబంధించి విధివిధానాలను ప్రకటించారని పేర్కొన్నారు.

**పవన్‌కళ్యాణ్ ఆశయాల సాధనకు సైనికుల్లా పనిచేయాలి**

జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల సాదనకు సైనికునిలా కార్యకర్తలు పనిచేయాలని బాలాజి పిలుపునిచ్చారు. దగా పడ్డ పేదల పక్షాన నిలిచి వారి సమస్యలపై సాగించిన పోరుకు ఫలితంగానే జనసేన పార్టీని ప్రజలు ఆదరించారని, ఆపూర్వవిజయం అందించారని వెల్లడించారు. అట్టడుగు అభాగ్యులైన ప్రజలకు కల్లబొల్లి కథలు చెప్పి మోసగించే నేతలకు ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లాలని, పార్టీ సభ్యత్వం రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూ జరగాలని అధినేతలు సూచించారని వెల్లడించారు. పార్టీ సిద్ధాంతాలతో పాటు సగటు మనుషులను పార్టీకి దగ్గర చేయడానికి ఈ సభ్యత్వ నమోదు దోహదపడుతుందన్నారు. జనసేన పార్టీని బలంగా ముందుకు తీసుకువెళ్లేందుకు, అత్యధిక సంఖ్యలో సభ్వత్వాలు చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ నెల 18 నుంచి 28 వరకు జరిగే  జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు  మహా యజ్ఞంగా కొనసాగటానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయండి



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, కొండపి నియోజకవర్గం, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని కొండపి నియోజకవర సమన్వయ బాద్యులు కనపర్తి మనోజ్ కుమార్ పిలుపునిచ్చారు. కొండపి నియోజకవర్గంలో జనసేన పార్టీ నుండి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం 50 మంది వాలంటీర్లను ఎంపిక చేస్తున్నాము, ఒక్కో క్రియాశీలక వాలంటీరు ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలను ప్రభావితం చేస్తూ వారిని క్రియాశీలక సభ్యులుగా చేర్పించే వారై ఉండాలి, అన్ని కులాల నుండి వీరమహిళలు, యువతకు తగిన ప్రాధాన్యత ఇస్తూ వాలంటీర్ల ఎంపిక ఉంటుంది, క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం యొక్క అప్లికేషన్ లింకును ఎంపిక చేసిన 50 మంది క్రియా వాలంటీర్లుగా నియమించిన వారికి మాత్రమే కేంద్ర కార్యాలయం నుండి పంపడం జరుగుతుంది.  సభ్యత్వం పునరుద్దరణ చేసుకున్న వారికి, అలాగే కొత్తగా సభ్యత్వం తీసుకున్న వారికి ఆగస్టు 1వ తేదీ 2024 నుండి ఇన్సూరెన్స్ అమల్లో ఉంటుంది. 50 మంది సభ్యులతో కూడిన ఈ క్రియాశీలక వాలంటీర్ల తుది జాబితాను 16-07-2024 నాటికి పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించాల్సి ఉంటుంది, పది రోజులపాటు క్రియాశీలక సభ్యత కార్యక్రమం జరుగుతుంది. జులై 28 నా ఈ కార్యక్రమం ముగుస్తుంది. ఎవరైతే పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ సిద్ధాంతాలను విధివిధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తారో వారికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ రాబోవు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశాలు కల్పించడం జరుగుతుందని కొండపి నియోజకవర్గ సమన్వయ బాద్యులు కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం


సోమవారం, 15 జూలై 2024

## జనసేన పతాక ఆవిష్కరణ



శతఘ్ని న్యూస్: నెల్లూరు రూరల్, కందమూరు గ్రామం నందు జనసైనికులు ప్రసాద్, మస్తాన్, ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా నిర్దేశకులు వేములపాటి అజయ్ పర్యవేక్షణలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఘనంగా జనసేన పతాక ఆవిష్కరణ చేసారు. అనంతరం స్థానికుల నడుమ కేక్ కట్ చేసి డిప్యూటి సిఎంగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గా గెలిచిన ఆనందాన్ని గ్రామస్తులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీ నూటికి నూరు శాతం విజయం సాధించిన తరువాత ప్రతికూల పరిస్థితులలో పార్టీ తరుపున నిలబడి స్థానిక ఎన్నికలలో నిలబడిన ఈ గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయటం సంతోషంగా ఉంది. పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్ఫూర్తితో ఈ గ్రామస్తులు తమ స్కూలు టీచర్ల విషయంలో, గుంటల రోడ్ల విషయంలో జనసేన పార్టీ తరపున పోరాడారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించి గ్రామాల అభివృద్ధికి పాటుపడుతాం. నెల్లూరు రూరల్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహకారంతో గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన నాయకులు శ్రీపతి రాము, సుధా మాదవ్, సురేష్, మస్తాన్, ప్రసాద్, శేఖర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ కందుల




శతఘ్ని న్యూస్: విశాఖపట్నం, నగరంలోని జీవీఎంసీ 34వ వార్డు భూపేశ్ నగర్ లో నివాసం ఉంటున్న జంపా అప్పారావు అనే పేద వ్యక్తి మరణించగా అతని కుటుంబానికి విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు డాక్టర్ కందుల నాగరాజు ఆర్థిక సహాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మృతుడు కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నట్లు తాను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించినట్లు నాగరాజు తెలిపారు. దక్షిణ నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా, ప్రజలందరి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన యువ నాయకులు కందుల కేదార్ నాథ్, కందుల బదరీ నాథ్, 34వ వార్డు జనసేన నాయకులు నీలం రాజు, శ్రీనివాస్, మృతుని కుటుంబ సభ్యులు రాణి, శాంతి, జగదీశ్వరి, మణి తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార యత్నానికి గురైన చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై జనసేన ఆరా



శతఘ్ని న్యూస్: బొబ్బిలి నియోజకవర్గం, రామభద్రపురం మండలం పరిధిలో అభం శుభం తెలియని ఆరునెలల చిన్నారిపై ఓ కిరాతకుడు అత్యాచార యత్నం చేసిన సంఘటనపై జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు మరియు విజయనగరం జిల్లా నాయకులు మిడతాన రవి కుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తక్షణమే స్పందించి కిరాతకుడుని అరెస్ట్ చేసి, చిన్నారికి వైద్య సదుపాయాలను అందించిన పోలీసు మరియు అధికార యంత్రాంగానికి క్రృతజ్నతలు తెలియజేసారు. ఆదివారం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై ఘోషాసుపత్రి వైద్యులు, స్త్రీ శిశు సంక్షేమ అధికారులను బాబు పాలూరు వాకబు చేసి చిన్నారి యొక్క తల్లికి చిన్నారి సదుపాయం నిమిత్తం కొంత ఆర్థిక సాయాన్ని అందజేసారు. ఈ దుర్ఘటనకు పాల్పడిన నిండితుడిపై ప్రభుత్వం తప్పకుండా తగు కఠిన చర్యలు తీసుకుంటుందని, ఇప్పటికే జిల్లాకి చెందిన మంత్రులు కొండపల్లి శ్రీనివాసరావు, శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి మరియు ఎమ్మెల్యేల్య్ బేబీ నాయన, అతిథి గజపతిరాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూనే చిన్నారి ఆరోగ్యం విషయంలో మాత్రం ప్రభుత్వ యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కర్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గం, మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, బవిరెడ్డి మహేష్, బొండాడ గణేష్, సాయి పాల్గొన్నారు.

## భద్రమైన భవితవ్యం కోసం క్రియాశీలక సభ్యత్వం



శతఘ్ని న్యూస్: పత్తికొండ నియోజకవర్గం, జనసేన పార్టీ పత్తికొండ నియోజకవర్గం సమన్వయకర్త సి జి రాజశేఖర్ మాట్లాడుతూ కొత్తగా క్రియాశీలక సభ్యత్వం పొందడానికి ఈనెల (జూలై) 18 నుండి ప్రారంభం. కావున నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, కార్యకర్తలు మన నియోజకవర్గ పరిధిలో ఆయా గ్రామాల నుండి సభ్యత్వం నమోదు చేసుకుంటారని ఆశిస్తున్నాంమని అన్నారు. సభ్యత్వ నమోదు చేసుకుందాము, మార్పుకు పునాది వేద్దాం, కష్టకాలంలో కుటుంబానికి ఆర్థికపరమైన భద్రమైన భవితవ్యానికి భరోసా కల్పించేలా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి మన నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గం నుండి వాలంటీర్ గా చేయదలచినవారు ఈ నెల అనగా జూలై 16 వ తేదీ లోపు 9154130010 నంబర్ ను సంప్రదించగలరని తెలిపారు.

## మెగా వాటర్ ప్లాంట్ ను పరిశీలించిన బొబ్బేపల్లి సురేష్




శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కాకాణి గోవర్ధన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలో భాగంగా ప్రస్తుత సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో ప్రారంభించిన మెగా వాటర్ ప్లాంట్ ను మూత వేయించారు. కాకాణి మూత వేయించిన మెగా వాటర్ ప్లాంట్ ను సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆదివారం జనసైనికులతో కలిసి పరిశీలించడం జరిగంది. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గానికి తలకాయ లాంటిది పొదలకూరు మండలం. ఈ పొదలకూరు మండలంలో 2019 ఎన్నికలకు ముందు ఆనాటి వ్యవసాయ శాఖ మంత్రి, ప్రస్తుత సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రూ. 4 కోట్ల 30 లక్షల రూపాయలతో ప్రతి పేదవాడికి మినరల్ వాటర్ అందించాలని ఆలోచనతో మెగా వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. దానిద్వారా ఏడు ట్యాంకర్లతో 30 పంచాయతీలలోని మినీ వాటర్ ప్లాంట్లను పెట్టి అక్కడికి సప్లై చేయడం, అక్కడ నుంచి గ్రామాలలో ఉన్న వారు డిజిటల్ కార్డుతో 20 లీటర్ల వాటర్ రూ.రెండు రూపాయలకే తీసుకుని తాగే అవకాశాన్ని కల్పించారు. 2019 తర్వాత వైసీపీ పార్టీ అధికారంలోకి రావడం సర్వేపల్లి శాసనసభ్యులుగా గెలిచినా కాకాణి గోవర్ధన్ రెడ్డి మెగా వాటర్ ప్లాంట్ ని గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మూసివేసి తాగడానికి నీళ్లు లేకుండా చేయడం చాలా బాధాకరమైన విషయం. పేదవాడు ఎందుకు తాగాలా, తాగితే నేనే తాగాలా అనే ఆలోచనతో ప్రజాధనాన్ని తుప్పుపట్టు పోయేదాకా పట్టించుకోనటువంటి పరిస్థితి. ఎన్డీఏ కూటమి తరుపున ఇటీవల జరిగిన ఎన్నికలలో పోటీ చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు మంచి మెజార్టీతో గెలిపించడం జరిగింది. అందులో భాగంగా ఈ మెగా వాటర్ ప్లాంట్ ను యధావిధిగా ఎంత ఖర్చవుతుందో చూసి ప్రతి పేద బడుగు బలహీన వర్గాలకు మంచినీళ్లు అందిస్తామని చెప్పి దానికి ఎంత ఖర్చవుతుందో ఎస్టిమేషన్ వేసి త్వరితగతిన యధావిధిగా కొనసాగిచ్చేదానికి చర్యలు చేపడతామని చెప్పడం జరిగింది. అయితే సర్వేపల్లి నియోజకవర్గాన్ని ఐదు సంవత్సరాల పాటు ఏ విధంగా కూడా అభివృద్ధి చేయనటువంటి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశాలు పెట్టడం మానేయాలి మీరు ఏమి ఉద్ధరించారు. దాని గురించి ముందు మాట్లాడండి సొంతం మండలంలో గుక్కెడు మంచినీళ్లు కూడా ఇవ్వలేని స్థితిలో మీరు ఉన్నారు ఐదు సంవత్సరాలు పాటు కానీ ఇకనుంచి సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధి కూడా ఎలా ఉంటుందో మీ కళ్ళతో మీరే చూస్తారు అని చెప్పి మనస్పూర్తిగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, శ్రీహరి, పొదలకూరు మండల నాయకులు మధు, రఘురామయ్య, పెంచలయ్య, సంజు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 15 జూలై 2024


## జనసైనికుని పరామర్శించిన బొలిశెట్టి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం, స్థానిక ఒకటవ వార్డు జనసేన ప్రెసిడెంట్ గణేశుల పవన్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయాల పాలయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పవన్ కు మెరుగైన వైద్యం అందించాలని స్థానిక ఒకటవ వార్డు ఇన్చార్జిలకు సూచించారు. అనంతరం వైద్య నిమిత్తం ఖర్చులకు కొంత డబ్బును మరియు నెలకి సరిపడా నిత్యవసర సరుకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు జనసేన ఇంచార్జ్ చేపల రమేష్, గురుజి సూరిబాబు, గుండుమొగుల అయ్యప్ప, పైబోయిన వెంకటరామయ్య, అడబాల మురళి, బయనపాలేపు ముఖేష్, సందక రమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మంటలాంబ అమ్మవారిని దర్శించుకున్న బొలిశెట్టి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా, ఇరగవరం మండలం, రేలంగి గ్రామం నందు ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ని సత్కరించారు. అనంతరం అమ్మవారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాజారెడ్డి



శతఘ్ని న్యూస్: తిరుపతి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు, జనసేన పార్టీ పి.ఎ.సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను ఆదివారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో తిరుపతి జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ముందునుంచి పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని మనోహర్ సూచించారు. ప్రజలకు పార్టీ నేతలు అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## బొలిశెట్టి మీద అభిమానం చాటుకున్న మర్రిపూడి చిన్న



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే గౌరీపట్నం వెళ్లి మొక్కును తీర్చుకున్న తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం ఉమామహేశ్వరం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు మర్రిపూడి చిన్న. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా బొలిశెట్టి శ్రీనివాస్ ఘనవిజయం సాధించడం, కొణిదల పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి కావడంతో పశ్చిమగోదావరి జిల్లా దేవరపల్లి మండలం గౌరీపట్నం నిర్మలగిరి చర్చి నందు జనసేన జెండా పట్టుకుని మోకాళ్ళతో 163 మెట్లు ఎక్కి బొలిశెట్టి మీద అభిమానాన్ని చాటుకుని జనసేన నాయకుడు చిన్న మొక్కును చెల్లించుకున్నాడు.

## ఓజి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన అమ్మిశెట్టి వాసు





శతఘ్ని న్యూస్: విజయవాడ తూర్పు నియోజకవర్గం గురునానక్ నగర్లోని జనసేన పార్టీ 10వ డివిజన్ కార్యదర్శి నిక్కు వంశీ నూతనంగా ఏర్పాటు చేసిన ఓజి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి & విజయవాడ తూర్పు నియోజకవర్గం మరియు విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ అధ్యక్షులు పార్ళ శ్రీనాథ్, వల్లభనేని సుబ్రహ్మణ్యం మరియు తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం అన్నదానానికి జనసేన శ్రీకాంత్ వితరణ



శతఘ్ని న్యూస్: మైలవరం, కొండపల్లి మున్సిపాలిటీ, మొహర్రం పండుగను పురస్కరించుకుని నిర్వహించే అన్నదానం కోసం పంజా ముస్లింలకు జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో- కన్వీనర్ బొళియశెట్టి శ్రీకాంత్ ఆదివారం వితరణ గావించారు. ఖిల్లా రోడ్డులో పంజా ముస్లిం సోదరులకు రూ.2 వేలు, ప్రజా వైద్యశాల వద్ద పంజా ముస్లిం సోదరులకు రూ.2 వేలు, హజరత్ జల్ జలే సాహెబ్ పీర్ల పంజా నిర్వాహకులకు 150 కిలోల బియ్యం, 15 కిలోల మంచి నూనె డబ్బా అందజేశారు.

## బెంతో ఒరియాల నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన దుర్గాసి నీలవేణి రెడ్డి




శతఘ్ని న్యూస్: ఇచ్చాపురం, గత 20 సంవత్సరాలుగా బెంతో ఒరియా సామాజికవర్గం ప్రజలకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడం నిరాకరించడంతో ఆ సామాజికవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులు చదువుకోవడానికి కూడా కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెవిన్యూ అధికారుల తీరుకి నిరసనగా గత 200రోజులుగా కవిటి మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారు. నేటికీ రిలేనిరాహార దీక్ష 201వ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా ఇచ్చాపురం జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు దుర్గాసి నీలవేణి రెడ్డి రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేసారు. ఆమె వెంట జనసేన నాయకులు పెద్దింటి రవి, తారపి శాంతారావు, సీ.హెచ్.ఢిల్లీ రావు ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెంతో ఒరియా సమస్యని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బెంతో ఒరియా నాయకులు సుమన్ బిసాయి, దుదిష్టి మజ్జి, ఖుషు బిసాయి తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ దుర్గాసి నీలవేణి రెడ్డికి ధన్యవాదములు తెలియజేసారు.

## క్షతగాత్రులను పరామర్శించిన యల్లటూరు శ్రీనివాసరాజు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, నందలూరు మండలం మూతపడిన ఆల్విన్ కర్మాగారం సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి నుంచి జమ్మలమడుగుకి వెళుతున్న ఆర్టీసీ బస్సు, కడప వైపు నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టడంతో బస్సు కండక్టర్ రాముడు (40) అక్కడికక్కడే మృతిచెందగా, ప్రయాణికులకు తీవ్రమైన గాయాలయ్యాయి. గాయపడిన వారిని108 వాహనంలో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి ప్రాథమిక చికిత్స కోసం తరలించారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

సోమవారం, 15 జూలై 2024




## అభివృద్ధి కార్యక్రమాలను అందరికీ తెలియపరిచేలా పని చేయాలి

శతఘ్ని న్యూస్: ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం, ఏపియుడబ్ల్యుజె – ఏ.పి ఎలెక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఎక్సిక్యూటివ్ సమావేశానికి ముఖ్య అతిధులుగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరియు చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ పాల్గొన్నారు. ఏపియుడబ్ల్యుజె యూనియన్ వారు, శాసనసభ్యుల ముందు వారికి ఉన్న సమస్యలు తెలియపరిచారు. ఆర్థికంగా వెనుకబడిన విలేకర్లకు ఇండ్లస్థలాలు ఇవ్వవలసింది కోరారు. అలాగే 2014 లో చంద్రబాబు నాయుడు ఉన్నపుడు జర్నలిస్ట్ కి తెచ్చిన ఇన్సూరెన్స్ స్కీం కూడా మరొకసారి పునరుద్దరణ జరిగేలా చూడాలని, శాసన సభ్యులని కోరారు. పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వారి తరుపున రూపాయలు 50,000/– రూపాయలు ప్రకటించారు. అలాగే మా నియోజకవర్గం ఎప్పుడు జర్నలిస్ట్లకు అండగా ఉంటామని, అదేవిధంగా మీడియా వారు మేము చేసే అభివృద్ధి కార్యక్రమాలను అందరికీ తెలియపరిచేలా పని చేయాలని కోరారు.








## సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ఘన సన్మానం

శతఘ్ని న్యూస్: మదనపల్లి, ఏపి సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోషి యేషన్ సమావేశం స్థానిక జిఆర్టి హైస్కూల్ నందు రాష్ట ఉపాధ్యక్షులు అన్నమయ్య జిల్లా మరియు మదనపల్లి యూనిట్ అధ్యక్షులు ఎన్.ముని గోపాల కృష్ణ అధ్యక్షతన జరిగింది. అలాగే కార్యదర్శి కరుణాకర్, కోశాది కారి ఉస్మాన్ సాహెబ్, గౌరవ అధ్యక్షులు ముని రత్నమయ్య, వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్, ఆర్గనైజర్ కృష్ణమూర్తిలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మదనపల్లి ఏమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని దుశ్యాలువ, పూలమాల, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో ముని గోపాల కృష్ణ స్పందిస్తూ సీనియర్ సీటిజన్స్ కు కమ్యూనిటి హల్ నిర్మాణం, మదనపల్లెను జిల్లా కేంద్రం చేయడం గురించి విన్నవించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తు సీనియర్ సిటీజన్స్ కు కమ్యూనిటి హల్ ఏర్పాటు, అలాగే మదనపల్లిని జిల్లా కేంద్రం చేయడం తన బాధ్యతగా స్వీకరించి అ హామీలను నెరవేరుస్తానన్నారు. విశ్రాంత ఉద్యోగుల సహకారం, సూచనలు సమాజానికి ఎంతో అవసరం ఉందన్నారు. అలాగే ప్రశాంతతకు మారు పేరుగా మదనపల్లిని అభివృద్ధి చేస్తామన్నారు. గౌరవ అధ్యక్షులు ముని రత్నమయ్య మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను గౌరవించే వ్యక్తి ప్రజా ప్రతినిధిగా ఎన్నిక కావడం నియోజకవర్గం ప్రజల అదృష్టం అన్నారు. ప్రతి పౌరుడు సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చొరవ చూపే వ్యక్తిగా సీనియర్ సిటిజన్స్ గౌరవిస్తూ ఆహ్వానించిన వెంటనే కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు చెప్పారు. అలాగే ఈ సమావేశానికి జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, రాయలసీమ రీజనల్ కో–ఆర్డినేటర్ శ్రీమతి దారం అనిత, రామాంజనేయులు, దారం హరిప్రసాద్, రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ రాయల్, బీజేపీ కార్వదర్శి ఆకుల కృష్ణ మూర్తి, కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజనేయ కుమార్, ప్రొఫసర్ శ్రీనివాసులు, గొల్ల పూడి తిరుపతిరావు, ధనలక్ష్మి, పూర్ణిమ, లైబ్రెరెరియన్ వసంత కుమారిలు హాజరు కావడం జరిగింది. అనంతరం పాస్టిక్ బ్యాగులు వద్దు, పేపర్ బ్యాగ్స్ ముద్దు అనే నినాదాలు చేస్తు ఎమ్మెల్యే చేతులు మీదుగా పేపర్ బాగ్స్ అందరికి పంపిణి చేశారు. అదే విధంగా పరందామ గౌడ స్థానిక జిఆర్టి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లలకు స్కూల్ విద్యార్థులకు స్కూల్ బాగ్స్ ను ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర పెన్షన్స్ పార్టీ నాయకులు శ్రీనివాసులు, తిమ్మయ్య, శివ ప్రసాద్, మక్బూల్ బాష, రామచంద్రయ్య, కృష్ణకుమార్, నాగరాజు, కృష్ణమూర్తి, పలువురు విశ్రాంత ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం ఎమ్మెల్యే బత్తుల





శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, మునగాల గ్రామంలో కాపవరం నుండి మునగాల వెళ్ళే రోడ్డులో కల్వర్టు నిర్మాణం జరుగుతున్నందున రాకపోకలకు వేసిన డైవర్షన్ రోడ్డు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భారీగా వరద నీరు చేరడం వలన నీటి ప్రవాహానికి గండి పడటం వలన ప్రజలు రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సంబంధిత అధికారులతో కలిసి సంఘటనా స్థలంలో పరిస్థితిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ఇది ఖచ్చితంగా గత ప్రభుత్వం చేసిన తప్పిదమని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన రోడ్డు మరమ్మత్తులు చేయించి ప్రజలకు రాకపోకలకు అంతరాయం లేకుండా చేస్తామని, కానీ ప్రస్తుతం ఉన్న వరద ఉదృతి తగ్గితే గానీ మరమ్మత్తులు చేయడానికి వీలుపడదన్నారు.

